మార్కెట్ రేటు ప్రకారం పరిహారం ఇవ్వాలి

సంగెం, జూలై 16: మార్కెట్ రేటు ప్రకారం పరిహారం చెల్లించాలని నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు కోరారు. నేషనల్ గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న సంగెం, చింతలపల్లి, తిమ్మాపురం, తీగరాజుపల్లి గ్రామాల రైతులకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ హైవే కోసం భూములు కోల్పోతున్న తమకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని, లేకుంటే మార్కెట్ ప్రకారం రేటు ఇవ్వాలని కోరారు. తహసీల్దార్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ విలువ, పంటల పరిస్థితుల ప్రకారం ధర ఉంటుందని తెలిపారు. ఎవరైతే భూములు కోల్పోతున్నారో వారిని కలెక్టర్ వద్దకు తీసుకపోతానని, అప్పుడు సమస్యలను విన్నవించుకోవాలని సూచించారు.

బాలుడి మృతిపై విచారణ

నెక్కొండ, జూలై 16 : మండలంలోని ముదిగొండలో ఆర్ఎంపీ చేసిన వైద్యం వికటించి పదేళ్ల బాలుడు మృతి చెందడంపై తెలంగాణ వైద్య మండలి విచారణకు ఆదేశించగా అధికారులు మంగళవారం విచారణ జరిపారు. నర్సంపేట డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్, వైద్యాధికారి సుమన్, వైద్యసిబ్బంది బాలుడి ఇంటికి వెళ్లి తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించారు. మణిదీప్ అనారోగ్యానికి గురికాగా హాస్టల్ నుంచి నాలుగు రోజుల క్రితం ఇంటికి తీసుకువచ్చి ఆర్ఎంపీ మేకల అశోక్ వద్ద వైద్యం చేయించానని, ఆ తర్వాత ఎంజీఎం దవాఖానకు తరలించినా బతుకలేదని తెలిపారు. కుక్కకాటుకు చికిత్స పొందాడనడంలో వాస్తవం లేదని, బాలుడికి దద్దులు రావడంతో చికిత్స చేయించినట్లు వైద్యాధికారులు తెలిపారు. తెలంగాణ వైద్య మండలి ఆదేశాలపై జిల్లా యాంటీ క్వాకరీ బృందం విచారణ జరుపాల్సి ఉంది.

సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్తా ..

కాశీబుగ్గ, జూలై 16 : గ్రేటర్ వరంగల్‌లోని 20వ డివిజన్ శాంతినగర్, పద్మనగర్‌లోని ఎఫ్‌టీఎల్‌లో ఇళ్లు నిర్మించుకున్న బాధితుల సమస్యలను మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ తెలిపారు. మంగళవారం శాంతినగర్‌లో స్థానికులతో ఆయన మాట్లాడుతూ ఎఫ్‌టీఎల్‌లో 30 ఏళ్లుగా ఇండ్లు నిర్మించుకున్న వారికి కార్పొరేషన్ నోటీసుల జారీపై అధైర్యపడొద్దన్నారు. మంత్రి సురేఖకు ఫోన్‌లో సమాచారం అందించినట్లు తెలిపారు. శాంతినగర్, పద్మనగర్ బాధితులు పాల్గొన్నారు.

కుక్క దాడి.. వృద్ధుడికి తీవ్రగాయాలు

కాశీబుగ్గ, జూలై 16: నగరంలోని 13వ డివిజన్ ఎంహెచ్‌నగర్‌లో మంగళవారం కుక్క దాడి చేయడంతో ఓ వృద్ధుడికి తీవ్రగాయాలయ్యాయి. వృద్ధుడు నరహరి తన ఇంటి ముందు కూర్చొని ఉండగా ఓ కుక్క వచ్చి దాడి చేసింది. తీవ్రగాయాలై అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. గ్రేటర్ వరంగల్‌లోని పలుచోట్ల కుక్కలను పట్టి ఎంహెచ్‌నగర్ వైపు వదులుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సకాలంలో బకాయిలను చెల్లించాలి

కాశీబుగ్గ, జూలై 16: లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్ వ్యాపారులు సకాలంలో బకాయిలు చెల్లించాలని కార్యదర్శి పోలెపాక నిర్మల కోరారు. మంగళవారం తన చాంబర్‌లో కూరగాయల వ్యాపారుల సంఘం నాయకులతో మాట్లాడారు. వ్యాపారులు పాడైన కూరగాయలను డస్ట్ బిన్‌లలో మాత్రమే వేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-2 కార్యదర్శి రాము, కూరగాయల మార్కెట్ వ్యాపారులు జారతి శ్రీనివాస్, బేతి అశోక్‌బాబు, కామని రాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

వర్ధన్నపేట, జూలై 16: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం పర్వతగిరి, హసన్‌పర్తి, ఐనవోలు, వర్ధన్నపేట మండలాల అధికారులతో సమస్యలను గుర్తించడం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పరిష్కరించాల్సిన సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు గ్రామ, మండల స్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ప్రధాన సమస్యలను తొలుత గుర్తించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులైన పేదలకు అందేలా చూడాలని ఆదేశించారు. విధులపై ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సూచించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలో సమస్యలపై కూడా మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ప్రగతిలో ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేసేందుకు చర్చించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MOHAMMED SHARUK KHAN S/o MOHAMMED PULATH KHAN (New Name) Previously called SHAKE SHARUF KHAN S/o POLATH KHAN SHAKE (Old Name) Age: 26 yrs, Occ: Coolie & R/o H.No. 7-146, Vill: Ghanpur (M), Ghanpur (M) Mandal of Jayashankar District T.S., India Solemnly declare.

OLD AGE HOME
★ ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

భూమి కోసం తగాదా

ఖానాపురం, జూలై 16 : భూమి కోసం ఓ రైతుతో తండా వాసులు ఘర్షణకు దిగిన ఘటన మండలంలోని పర్శ్యతండాలో జరిగింది. ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. అశోక్‌నగర్‌కు చెందిన బండి వెంకన్న 2015లో పర్శ్యాతండా శివారులో అశోక్‌నగర్‌కు చెందిన కాలం రాంరెడ్డి వారసులు నుంచి ఎకరం పొలం కొనుగోలు చేశారు. భూమిలో పైపులైన్ వేశాడు. నాటి నుంచి భూమిలో సాగు పనులు చేపట్టలేదు. ఈ ఏడాది ఆ భూమిలో సాగు చేద్దామని పిచ్చిమొక్కలను మంగళవారం డోజర్‌తో పనులు చేపట్టాడు. విషయం తెలుసుకున్న పర్శ్యతండా వాసులు వచ్చి డోజర్‌ను అడ్డుకున్నారు. భూ యజమాని వెంకన్నతో ఘర్షణకు దిగారు. ఇందులో తాము సీత్లాభవాని దేవతను నిలుపుకున్నామని, ఈ భూమి తమకే వదిలేయాలని తండావాసులు వాదనకు దిగారు. ఈ విషయాన్ని వెంకన్న అశోక్‌నగర్ గ్రామస్తులకు తెలపడంతో గ్రామస్తులంతా చేరుకున్నారు. ఇరుగ్రామాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుని ఉద్రిక్తత నెలకొనగా భూయజమాని వెంకన్న పోలీసులకు విషయం తెలిపారు. ఎస్సై సిబ్బందితో చేరుకుని ఇరు గ్రామాల వారితో మాట్లాడి శాంతిపజేశారు. భూమి పత్రాలు తీసుకు వస్తే పరిశీలించి న్యాయం చేస్తామనడంతో వెళ్లిపోయారు.

టీచర్లకు సన్మానం

ఖానాపురం, జూలై 16 : మండలంలోని మంగళవారిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసి బదిలీ అయిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం మంగళవారం జరిగింది. బుర్రి సురేందర్, గుగులోత్ సుధాకర్, కీర్యను హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయులు సన్మానించారు. అలాగే పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.

బురదమయంగా మారిన పాత బీట్‌బజార్

షాపుల ముందు బురద

పాత బీట్‌బజార్.. బురదమయం

- చిత్తడిగా మారిన రోడ్లు
- దుర్వాసనతో కస్టమర్లు, వ్యాపారుల ఇబ్బందులు

గిర్మాజీపేట, జూలై 16 : భారీ బిజినెస్‌కు అడ్డాగా ఉన్న వరంగల్ పాతబీట్‌బజార్‌లో చినుకు పడితే చిత్తడవుతోంది. దుర్వాసనతో కస్టమర్లు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిసినప్పుడు నీరు సాఫీగా వెళ్లకుండా డ్రెయినేజీ వ్యర్థాలు రోడ్డు పైకి చేరి దుర్వాసన వస్తోంది. వాహనాల రాకపోకలకు బురదమయమై నడవలేని పరిస్థితి ఉందని వ్యాపారులు వాపోతున్నారు. అపరిశుభ్రతతో తాము కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాని వ్యాపారస్తులు చెబుతున్నారు. పేరుకే స్మార్ట్‌సిటీ ఎక్కడ చూసినా మురికి కాల్వలు కంపుతో నిండాయని అంటున్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ బురదమయమై కస్టమర్లు షాపుల్లోకి వచ్చేందుకు అవస్థలు పడుతున్నారని వాపోతున్నారు. ఎవరికి చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఓ వైపు కస్టమర్లు లేక మరోవైపు వేలాది రూపాయల కిరాయి, గుమస్తాల జీతాలు చెల్లించేందుకు అప్పులు చేయాల్సి వస్తోందని వ్యాపారస్తులు వాపోతున్నారు. తమ బాధ తెలియాలంటే ప్రజాప్రతినిధులు, అధికారులు బీట్‌బజార్‌లో ఒకసారి రావాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి తమను ఆదుకోవాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

మేయర్ గుండు సుధారాణి

కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో తనిఖీ చేస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, జూలై 16 : వివిధ పనులపై కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ప్రజాపాలన దరఖాస్తుల నమోదు, సవరణల వివరాలను పరిశీలించారు. అనంతరం జనన, మరణ, ప్రజారోగ్య విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం చాంబర్లను తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఎంహెచ్‌వో రాజేశ్, కార్యదర్శి విజయలక్ష్మి, ఎస్ఈ కృష్ణారావు, పీఆర్‌వో ఆయూబ్ అలీ, సూపరింటెండెంట్ ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

బోనాల పండుగకు విస్తృత ఏర్పాట్లు..

బోనాల పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్‌లో శానిటేషన్, ఇంజినీరింగ్ అధికారులతో బోనాల పండుగల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆషాడ మాసం నేపథ్యంలో బీరన్న, పోచమ్మ బోనాల పండుగలు ఘనంగా నిర్వహిస్తారని, మహిళలు, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా దేవాలయాల వద్ద ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయాలకు లైటింగ్, రహదారుల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలన్నారు. మ్యాన్ హోల్స్‌పై కప్పులు వేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు రవికిరణ్, సంతోష్‌బాబు, రంగారావు, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు స్వేచ్ఛగా విక్రయించుకోనివ్వాలి

ఖిలా వరంగల్, జూలై 16: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో రైతులు స్వేచ్ఛగా అమ్ముకునే అవకాశం కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మంగళవారం అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల మార్కెట్‌లో వ్యాపారుల వద్ద పనిచేసే గుమస్తాలు రైతులను బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారని తెలిపారు. అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యులు సిరుల రవీందర్, జెండా అంబయ్య పాల్గొన్నారు.

వాకర్స్ చేయూత

కరీమాబాద్, జూలై 16: కరీమాబాద్‌కు చెందిన బేతి రాజేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబానికి రంగలీలా మైదానం వాకర్స్ అసోసియేషన్ మంగళవారం ఆర్థిక సాయం అందించింది. అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మల్ల అంబేద్కర్, కోశాధికారి కస్తూరి రాజు, మైదాన ఉపాధ్యక్షుడు గుడిమల్ల మోహన్, సహాయ కార్యదర్శులు కడారి కుమార్, కమిటీ సభ్యులు రవియాదవ్, బత్తుల రమేశ్‌బాబు, తాళ్ల కుమార్, రడం శ్రీనివాస్, శ్రీపతి కుమార్, గుర్రపు కిరణ్, కోదాటి శ్రీధర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కాశీబుగ్గ, జూలై 16: దేశాయిపేట్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌పీఆర్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. కాలనీవాసులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్పొరేటర్ కవితా రాజుయాదవ్, డాక్టర్ భరత్‌కుమార్, సూపర్‌వైజర్ జన్ను కొర్నేల్, ల్యాబ్ టెక్నీషియన్ రజియా, ఏఎన్ఎం జ్యోతి, ఆశవర్కర్లు సుమలత, మాధవి పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

గిర్మాజీపేట, జూలై 16 : లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రావుల భాను ఆధ్వర్యంలో లియో లయన్ పెరుమాండ్ల ఆశ్రిత్, పూనటి సిద్ధార్థ్ బర్త్‌డే సందర్భంగా మంగళవారం పేదమహిళలకు 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ కోదండపాణి, జోన్ చైర్మన్ అప్పరాజు రాజు, కార్యదర్శి ఆర్‌కే రాజు, కోశాధికారి సృజన్, పీ రాజేశ్, పోశాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంపై పోరాటాలకు సిద్ధం కావాలి

నర్సంపేట, జూలై 16: కేంద్రంపై పోరాటాలు చేసేందుకు ప్రజలు సిద్ధమవ్వాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ పిలుపునిచ్చారు. పట్టణంలో జరిగిన సీపీఐ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్య, కార్మికుల వేతనాల పెంపు, అధిక ధరల నియంత్రణ, సంక్షేమ పథకాల అమలుతోపాటు ప్రజాసమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఈనెల 26, 27తేదీల్లో నెక్కొండలో నియోజకస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేశ్, కందిక చెన్నకేశవులు, గడ్డం యాకయ్య, బానోత్ వీరు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పాలక కవిత, జిల్లా సమితి సభ్యులు మియాపురం గోవర్దన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐత యాకూబ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

సమావేశంలో మాట్లాడుతున్న సారంగపాణి

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

నల్లబెల్లి, జూలై 16: ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అమలులో అనేక కొర్రీలు పెడుతుండడం రేవంత్ సర్కార్ దివాలాకోరు రాజకీయానికి నిదర్శనమన్నారు. రేషన్‌కార్డును ప్రామాణికం చేసి రుణమాఫీ వర్తింప జేయాలనుకోవడం శోచనీయమన్నారు. వానకాలం ప్రారంభమైనప్పటికీ రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 567 జీవోను సవరించి, ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ వర్తించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటిలింగాచారి, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్తా, మోహన్‌రావు, మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజారాం, సట్ల శ్రీనివాస్‌గౌడ్, బట్టు సాంబయ్య, ఆకుల సాంబరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల అందజేత

చెన్నారావుపేట, జూలై 16: మండలంలోని అమినాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు బాల్నె వెంకన్న దంపతులు మంగళవారం బ్యాగులను అందజేశారు. మనవడు ఇశాన్ బర్త్ డే సందర్భంగా 40 మంది పేద విద్యార్థులకు స్వీట్లు, బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపీటీసీ కడారి సునితా సాయిలు, రైతుబంధు సమితి గ్రామ కన్వీనర్ అమ్మ రాజేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

గీసుగొండ, జూలై 16: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి అర్చన సూచించారు. మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాల్లో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరం, దగ్గుతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి మం దులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు సోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్‌రెడ్డి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

వరంగల్ చౌరస్తా, జూలై 16: ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా జీవో 567ను సవరించి, రూ.2లక్షల లోపు రుణమాఫీని అమలు చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఓంకార్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల సంఖ్య కుదించేందుకే ప్రభుత్వం కుంటిసాకులు చెబుతోందని ఆరోపించారు. పీఎం కిసాన్ డేటాను వర్తింపజేయడంతో సుమారు 12లక్షల మంది అర్హత కోల్పోతున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యుడు గోనె కుమారస్వామి, ఏఐసీటీయూ బాధ్యులు నర్ర ప్రతాప్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇస్మాయిల్, కార్యదర్శి బాబురావు, కోశాధికారి సింగతి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు కుర్చీల బహూకరణ

నెక్కొండ, జూలై 15: మండలంలోని పత్తిపాకలో ప్రతి నెల నిర్వహించే మహిళా సంఘాల మహసభ నిర్వహణ కోసం మాజీ సర్పంచ్ లావుడ్య సరితా తిరుమల్ 30 కుర్చీలను బహూకరించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ లావుడ్య సరితా తిరుమల్‌ను మహిళా సంఘాల సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వంటేరు రాకేశ్, హెచ్ఎం యుగంధర్, బొల్లెబోయిన సురేశ్, పసునాటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్‌కు సన్మానం

నల్లబెల్లి, జూలై 16: ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్సై ప్రశాంత్‌బాబును బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నాయకులు ఎస్సైకి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, కొత్తపెల్లి కోటిలింగాచారి, శ్రీనివాస్‌గుప్తా, మోహన్‌రావు, మాజీ సర్పంచులు రాజారాం, తిరుపతినాయక్, అమరేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, జన్ను జయరావ్, రత్నాకర్‌రావు, రాంబాబు, శ్రీనివాస్, రమేశ్, ఆకుల సాంబారావు, బట్టు సాంబయ్య, గుగులోత్ సారయ్య పాల్గొన్నారు.

వరద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జూలై 16 : వర్షాలు కురుస్తున్న తరుణంలో వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజినీర్లను ఆదేశించారు. మంగళవారం ఆమె హనుమకొండ పరిధిలోని జూపార్క్ వెనుక వైపు ప్రాంతం, అంబేద్కర్ భవన్, ప్రెసిడెన్సీ స్కూల్, శ్రీసాయి నగర్ కాలనీ, నయీంనగర్ బ్రిడ్జి, అలంకార్ బ్రిడ్జి, అజర దవాఖాన ప్రాంతంలో నిర్మిస్తున్న బ్రిడ్జి, పోతన నగర్, వరంగల్ ప్రాంతం పరిధిలోని 12 మోరీలు, బట్టల బజార్, వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంతం, గోపాలస్వామి గుడి ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించారు. అజర ఆస్పత్రి వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి ప్రాంతంలో ప్రమాదకరంగా ఉన్న చెట్టును వెంటనే తొలగించాలని డీఎఫ్‌వో శంకరలింగంను ఆదేశించారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి నీట మునిగిన ప్రాంతాల్లో చేపట్టిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మాన్సూన్ బృందాలు, డీఆర్ఎఫ్, ప్రజారోగ్య విభాగం బృందాలు సమన్వయంతో పనిచేస్తూ వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, డీఈలు రవికుమార్, సంతోష్‌బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, రంగారావు, రవికిరణ్, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, భాస్కర్, ఏఈలు హరికుమార్, శ్రీకాంత్, హబీబ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోల్కొండ శ్రీనివాస్, కరుణాకర్, శ్యామ్‌రాజ్, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

'బదిలీలు నిలిపివేయాలి'

బల్దియాలో పనిచేస్తున్న నాలుగో తరగతి ఉద్యోగుల బదిలీ ప్రక్రియను నిలిపివేయాలని కార్మిక సంఘాల నేతలు కమిషనర్‌ను కోరారు. కార్పొరేషన్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను కలిసి వినతిపత్రం అందజేశారు. పారిశుధ్య కార్మికులు, జవాన్లు, చైన్‌మెన్, అటెండర్ల బదిలీ ప్రక్రియ ఏనాడూ జరుగలేదని వారు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. నాలుగో తరగతి ఉద్యోగుల్లో ఎక్కువగా దళిత సామాజిక వర్గానికి చెందిన వారు ఉంటారని, మానవతా దృక్పథంతో ఉద్యోగుల బదిలీల ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘాల నేతలు బొట్ల భిక్షపతి, వేల్పుల ధర్మరాజు, బొట్ల రమేశ్, రాజారపు భాస్కర్ ఉన్నారు.

గిర్మాజీపేట : స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

28వ డివిజన్ కాలనీల పరిశీలన

గిర్మాజీపేట : నగరంలోని 28వ డివిజన్‌లోని సాయి నగర్, బృందావన్, సంతోషిమాతకాలనీతోపాటు బట్టల బజార్ ప్రాంతాలను మంగళవారం కమిషనర్ అశ్వినితానాజీ వాకాడే పరిశీలించారు. ఈ ప్రాంతవాసులకు ఎఫ్‌టీఎల్ సమస్య వల్ల హైకోర్టు నుంచి వచ్చిన నోటీసులు ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది జారీ చేసిన నేపథ్యంలో కమిషనర్ ఆయా కాలనీవాసులను కలిసి ప్రజలకు సంబంధించిన ఆస్తుల విషయంలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు, 28వ డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి : డీఎంహెచ్‌వో

గిర్మాజీపేట, జూలై 16: సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని డీఎంహెచ్‌వో వెంకటరమణ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయం నుంచి సిబ్బందితో జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రతి గర్భిణీ వివరాలను పోర్టల్‌లో నమోదుచేసి అవసరమైన టీకాలు ఇవ్వాలన్నారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ-సంజీవనీ ద్వారా వెల్‌నెస్ ఆక్టివిటీస్ ద్వారా సేవలందిస్తూ ప్రభుత్వం అందించే ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని కోరారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలు గోపాల్‌రావు, ప్రకాశ్, ప్రోగ్రాం అధికారి పద్మశ్రీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలిస్తున్న జేడీఏ ఉషాదయాళ్

సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి

వర్ధన్నపేట, జూలై 16: వానకాలంలో పంటలకు తెగుళ్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ జేడీఏ ఉషాదయాళ్ సూచించారు. మండలంలోని దివిటిపల్లి, రామవరం, దమ్మన్నపేట, వర్ధన్నపేట శివారులోని పత్తి, వరి పంటలను మంగళవారం జాతీయ ఆహారభద్రత జిల్లా అధికారి పీ సారంగం, ఏవో సాగరికతో కలిసి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వరి పంట వేసే రైతులు పచ్చిరొట్ట ద్వారా భూములను సారవంతం చేసుకోవాలన్నారు. పచ్చిరొట్ట వేసి 40 రోజుల తర్వాత పొలాన్ని దమ్ము చేసుకోవాలని చెప్పారు. వరిలో కలుపు నివారణ చర్యలు తీసుకునే విధానాన్ని వివరించారు. పత్తి పంటలో ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి తగిన మందులను పిచికారీ చేసుకోవాలని సూచించారు. కలుపు నివారణకు జాగ్రత్తలను రైతులకు వివరించారు. మక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించే అవకాశాలు ఉన్నందున రైతులు అందుబాటులో ఉండే వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు పురుగు నివారణ కోసం మందులను పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఏఈవో కావ్య, రైతులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోం..

బీఆర్ఎస్ మండల నాయకులు

రాయపర్తి, జూలై 16: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు హెచ్చరించారు. పాలకుర్తి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇటీవల సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా ప్రజలకు సేవలందిస్తున్న ఎర్రబెల్లిపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు మాజీ మంత్రి ఎర్రబెల్లిపై అనాలోచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో న్యాయపరంగా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ మండల నాయకులు మహ్మద్ ఆశ్రఫ్‌పాషా, మండల శ్రీధర్, ఉబ్బని సింహాద్రి, మహ్మద్ మన్నన్, అయిత రవి, పీరని రవీందర్, చిలువేరు సాయిగౌడ్, చందు సతీశ్, నవీన్‌యాదవ్, ఎండీ ఖలీల్, అయిత జంపి, గారె నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

పర్వతగిరి, జూలై 16: స్థానిక గిరిజన బాలుర గురుకులంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలను సందర్శించి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు బాత్‌రూములకు తలుపులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 200 మంది విద్యార్థులకు నాలుగు నల్లాలు మాత్రమే ఉన్నాయని, విద్యార్థులకు పుస్తకాలు ఇప్పటివరకు ఇవ్వలేదని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్, సతీశ్, అఖిల్, శివ, కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చోరీ నిందితుల అరెస్ట్

10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మడికొండ, జూలై 16 : బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని మడికొండ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై రాజబాబు కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంపంగి రమేశ్ జల్సాలకు అలవాటుపడి పని చేస్తే వచ్చే జీతం సరిపోకపోవడంతో బైకులను ఎత్తుకెళ్లి డబ్బు సంపాదించాలనుకున్నారు. దీంతో తన స్నేహితుడి పరిచయంతో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన వాంకుడోత్ రాకేశ్‌తో కలిసి దొంగతనానికి సిద్ధపడ్డాడు. ఈ క్రమంలో జగిత్యాల, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో పలుమార్లు బైకులను చోరీ చేసి పట్టుబడి జైలుకు వెళ్లాడు. విడుదలైనప్పటికీ తనలో మార్పు రాకపోగా హైదరాబాద్, మడికొండ, ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు. రమేశ్ ఎత్తుకెళ్లిన వాహనాలను రాకేశ్ విక్రయించేవాడు. దీంతో పోలీసులు మడికొండ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తుండగా నిందితుడు రమేశ్ వాహనం ఆపకుండా వెళ్లగా, అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నేరాన్ని అంగీకరించి మరో నిందితుడు రాకేశ్ సమాచారం అందించాడు. కాగా, రాకేశ్‌ను తన ఇంటి వద్ద అరెస్టు చేసి వారి నుంచి సుమారు రూ.8లక్షలు విలువైన మరో తొమ్మిది ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను పట్టుకున్న ఎస్సైలు రాజబాబు, దివ్య, ఏఎవో సల్మాన్‌పాషా, ఏఎస్సై రమేశ్, హెడ్ కానిస్టేబుల్స్, రామచంద్ర, రామనాథం, జంపయ్య, కానిస్టేబుల్స్ రవి, నాగేశ్వర్, ఐటీ కోర్ కానిస్టేబుళ్లు నగేశ్, ప్రవీణ్‌ను ఏసీపీ తిరుమల్, ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ అభినందించారు.

బెటాలియన్ కమాండెంట్‌గా రామ్‌ప్రకాశ్

కరీమాబాద్, జూలై 16: నాలుగో బెటాలియన్ నూతన కమాండెంట్‌గా రామ్‌ప్రకాశ్ మంగళవారం మామునూరులోని బెటాలియన్‌లో బాధ్యతలు స్వీకరించారు. బెటాలియన్ సిబ్బంది ఆయన్ను మర్యాదపూర్వ కంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణప్రసాద్, శ్రీనివాస్, ఏవో నిర్మల, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలకు కొత్త కార్యదర్శులు

గీసుగొండ, జూలై 16: మండలంలోని ఐదు గ్రామాల్లో కార్యదర్శులు మండలంలోని ఇతర గ్రామాలకు బదిలీ అయ్యారు. మనుగొండ కార్యదర్శిగా షకీల్, బొడ్డుచింతలపల్లి కార్యదర్శిగా కల్యాణి, మరియపురానికి శ్రీలత, ఆరెపల్లికి స్వప్న, గీసుగొండకు యాదలక్ష్మి, ఎలుకుర్తి, దస్రూతండా గ్రామాలకు కొత్తవారికి పోస్టింగ్ ఇవ్వకపోవడంతో ఖాళీగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.